Coverage Report: TCS IT Wiz – Hyderabad Edition

**Publication:** Andhra Jyoti
**Date:** 30/07/2014
**Edition:** Hyderabad
**Page No:** 8
**Headline:** TCS IT Wiz on 1st

# ఒకటిన టీసీఎస్ ఐటీ విజ్

**ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ:** ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) ప్రతిఏటా నిర్వహించే టీసీఎస్ ఐటీ విజ్ కార్యక్రమాన్ని నగరంలో ఆగస్టు ఒకటిన నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యా భవన్‌లో నిర్వహించే ఈ పోటీల్లో 8 నుంచి 12 వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా 14 ప్రాంతాల్లో నిర్వహించే ఈ పోటీలు హైదరాబాద్‌లోను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల తరపున వారు చదువుతున్న విద్యాసంస్థల నిర్వాహకులు పిల్లల వివరాలను తమకు పంపించాలని తెలిపారు. జూలై 30లోగా పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 09705391007 నెంబరులో సంప్రదించాలని, టీసీఎస్ ఐటీ విజ్ పేరుతో ఉన్న వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని తెలిపారు.

Coverage Report: TCS IT Wiz – Hyderabad Edition

**Publication:** Andhra Jyoti
**Date:** 24/07/2014
**Edition:** Hyderabad
**Page No:** 19
**Headline:** TCS IT quiz entries till 30th Jul

# ‘టీసీఎస్ ఐటీ క్విజ్’ ఎంట్రీలకు గడువు ఈ నెల 30

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) సంస్థ ఆధ్వర్యంలో ‘ఐటీ క్విజ్ 2014’ హైదరాబాద్ ప్రాంత పోటీలు ఆగస్టు 1వ తేదీన బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్‌లో జరుగనున్నాయి. 8వ తరగతి విద్యార్థుల నుంచి 12వ తరగతి విద్యార్థులు పోటీల్లో పాల్గొనటానికి అర్హులని టీసీఎస్ సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది.

ప్రతీ విద్యాసంస్థ నుంచి ఇద్దరు ఒక టీమ్‌గా ఎన్ని టీమ్‌లనైనా పంపించవచ్చు.

ఈపోటీలో పాల్గొనటానికి ఎలాంటి ప్రవేశ రుసుమూ లేదు. దేశవ్యాప్తంగా 14 నగరాల్లో జరిగే ఈ పోటీలకు ఎంట్రీలను జులై 30లోపు పంపాలని నిర్వాహకులు తెలిపారు. ఆన్‌లైన్‌లో www.tcsitwiz.comలో ఎంట్రీలను రిజిస్టర్ చేసుకోవచ్చు. రాత పరీక్ష ఆధారంగా రీజనల్ ఫైనల్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విజేతలుగా నిలిచిన టీమ్‌లు సింగపూర్, దుబాయ్‌ల నుంచి విజేతలుగా నిలిచిన వారితో పోటీపడాలని టీసీఎస్ తెలిపింది.